నిజామాబాద్ | కామారెడ్డి
వార్త

## పోలీసుల తనిఖీలు



**నసురుల్లాబాద్, నవంబర్17 (ప్రభాతావార్త.**
నసురుల్లాబాద్ ఎక్స్ రోడ్ వద్ద పోలీసులు గురువారం వాహనాల తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ డ్రైవింగ్ లైసెన్ తో పాటు వాహనాలకు సంబంధించిన పత్రాలు దగ్గర ఉంచుకోవాలని హెల్మెట్ తప్పకుండా ధరించాలని తెలిపారు. హెల్మెట్ లేకుండా వాహనాలు నడిపితే ఆన్లైన్ ద్వారా జరిమానా విధించడం జరుగుతుందని వారు తెలిపారు.

## నిజామాబాదీ మహిళలు మీ కోసమే

**నిజామాబాద్ టౌన్, ప్రభాతవార్త**
నిజామాబాద్ పోలీస్ కమిషనరేట్ పరిధిలోని షీ టీమ్, స్పెషల్ బ్రాంచ్ కంట్రోల్ సెల్ నెంబర్లు మార్చినట్లు నిజామాబాద్ పోలీస్ కమీషనర్ కేఆర్ నాగరాజు తెలిపారు. ఈ మేరకు షీ టీం కొత్త సెల్ నెంబర్ : 8712659795, స్పెషల్ బ్రాంచ్ కంట్రోల్ కొత్త సెల్ నెంబర్: 8712659777 లకు ప్రజలు సమాచారం అందించాలని నాగరాజు సూచించారు.

## గ్రంథాలయాధికారి నిర్ణయంపై విద్యార్థుల హర్షం

**నిజామాబాద్ టౌన్, ప్రభాతవార్త**
నిజామాబాద్ జిల్లాకేంద్రంలోని చంద్రశేఖర్ కాలనీలో గల ప్రాంతీయ గ్రంథాలయం ఇకపై గురువారం కూడా తెరుచుకోనుంది. గతంలో ప్రతి గురువారం ప్రాంతీయ గ్రంథాలయం సెలవుదినంగాగా ఉండేది. కానీ విద్యార్థుల కోరిక మేరకు.. పోటీ పరీక్షలకు అనుగుణంగా గురువారం రోజు ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు గ్రంథాలయం తెరిచి వుంటుందని గ్రంథాలయాధికారి పి.లక్ష్మిరాజ్యం తెలిపారు.

## అనుమాస్పద స్థితిలో ఫౌల్ట్రీఫామ్ దంపతులు మృతి



**నిజామాబాద్ టౌన్, ప్రభాతవార్త**
కామారెడ్డి జిల్లాలోని నాగిరెడ్డిపేట మండల శివారులో ఘోరం జరిగింది. పట్టణశివారులోని ఓ పౌల్ట్రీలో పనిచేసే దంపతులు అనుమానాస్పద స్థితిలో మృతిచెంది ఉన్నారు. గురువారం ఉదయం స్థానికులు ఈ విషయాన్ని గుర్తించి పోలీసులకు సమాచారం అందిచారు. ఆ దంపతులు లింగంపల్లికి చెందిన వారిగా గుర్తించారు. పోలీసులు అక్కడికి చేరుకొని విచారణ జరుపుతున్నారు. మృతికి గల పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

## మానవత్వం చాటుకున్న సభాపతి



**నసురుల్లాబాద్, నవంబర్17 ప్రభాతావార్త**
మానవత్వం చాటుకున్న తెలంగాణ సభాపతి పోచారం శ్రీనివాస్ రెడ్డి. బాన్సువాడ నుండి తెలంగాణ తిరుపతి దేవస్థానం దర్శనార్థం ఉదయం వెళ్తూ మార్గమధ్యలో నసుల్లాబాద్ ఎక్స్ రోడ్ వద్ద జ్వరంతో బాధపడుతూ కూర్చున్న షేక్ జమీల్ హోటల్ యజమాని చూసి పలకరించి ,వారికి ఆర్థిక సాయం అందించి వెంటనే స్థానిక అంబులెన్స్ కు సమాచారం అందించి షేక్ జమీల్ ను బాన్సువాడ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. దీనితో ఆ కుటుంబం పోచారం మానవతానికి సంతోషం వ్యక్తం చేశారు.

## డిఆర్‌సిని పరిశీలించిన అధికారులు



**ఆర్మూర్, ప్రభాతవార్త**
ఆర్మూర్ మున్సిపల్ పరదిలోని పెర్కిట్ లో నిర్మిత మౌతున్న చెత్త సేకరణ కేంద్రంలో జరుగుతున్ననిర్మాణ పనులను పర్యవేక్షించిన మున్సిపల్ చైర్ పర్సన్ పండిత్ వినిత పవన్, కమీషనర్,జగదీష్ గౌడ్, డిఈ,,ఏఈ, మున్సిపల్ సిబ్బంది పనులను పరిశీలించారు.

## ఆలయ అభివృద్ధికి భక్తుల విరాళం

**బిక్కనూర్, ప్రభాతవార్త :**
మండల కేంద్రంలోని దక్షిణ కాశి శ్రీసిద్ధ రామేశ్వర ఆలయ అభి వృద్ధికి గురువారం భక్తులు విరాళం అందజేశారు. ఈ సంద ర్భంగా ఆలయ పునర్నిర్మాణ కమిటీ చైర్మన్ అందె మహేందర్ రెడ్డి మాట్లాడుతూ సిద్ధిపేట పట్టణానికి చెందిన రాజమల్లయ్య మణెమ్మ,శివప్రసాద్ శర్మ అన్నపూర్ణ దంపతులుఆలయ అభివృద్ధికి 10 వేల రూపాయలు విరాళం అందచేసినట్లు తెలిపారు. ఆలయ అభి వృద్ధికి సహకరించిన దంపతులనుశాలువతో సత్క రించి, స్వామి వారి ప్రతిమను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చ కులు రాజేశ్వర శర్మ, సిబ్బంది పాల్గొన్నారు.



## 'విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలి'

**బిక్కనూర్, ప్రభాతవార్త :**
ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు నాణ్యమైన భోజనాన్ని అందించాలని రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు గంధం సంజయ్ అన్నారు. గురువారం మండల కేంద్రంలో ఉన్న సియుపిఎస్ పాఠశాలలో మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు. మధ్యాహ్న భోజన గదిలోని వంట సామాగ్రి, బియ్యం, కూరగాయలను పరిశీలించి మధ్యాహ్నం భోజనం నిర్వహాకులతో మాట్లాడుతూ విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని, పురుగుల అన్నం, నీల్లచారు, ఉడికి ఉడకని గుడ్డు వంటి ఆహారాన్ని విద్యార్థులకు అందిస్తే జిల్లా అధికారులకు ఫిర్యాదు చేస్తామని తెలిపారు. అనంతరం పాఠశాలలోని పరిసర ప్రాంతాలను పరిశీలించి పాఠశాలలో ప్రహరి గోడ లేకపోవడంతో పందులు రావడం, పరిసరాలు మురికి నీరుగా ఉండడంతో పాఠశాల లోని సమస్యలను ఎం ఈఓ దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించాలని ఉపాధ్యాయులకు సూచించారు. ఈ కార్యక్రమంలో మం డల కార్యదర్శి శివకృష్ణ, కళాశాల ప్రెసిడెంట్ అజయ్, యోగేష్ ఉన్నారు.



## అంగన్వాడీ కేంద్రంలో అన్న ప్రాసన కార్యక్రమం

**బిక్కనూర్, ప్రభాతవార్త:**
మండలంలోని తిప్పాపూర్ గ్రామంలో గురువారం మండల ఎంపీటీసీల ఫోరం అధ్యక్షుడు సాయిరెడ్డి, ఉప సర్పంచ్ నర్సింలు అంగన్వాడీ కేంద్రంలో అన్న ప్రాసన కార్యక్రమం నిర్వహించారు. రాష్ట్ర ప్రభుత్వం అంగన్వాడి కేంద్రంలో చిన్నారులకు పౌష్టికాహారం అంది స్తుందని ప్రతి ఒక్కరూ 5 సంవ త్సరాలలోపు పిల్లలని అంగన్వాడీ కేంద్రంలో చేర్పించాలని సూచిం చారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్ రజిత, విద్యార్థుల తల్లిదండ్రులు, చిన్నారులు పాల్గొన్నారు.



## చైతన్య విద్యానికేతన్ పాఠశాలలో టిడి వ్యాక్సిన్

**బిక్కనూర్, ప్రభాతవార్త :**
పట్టణంలోని చైతన్య విద్యానికేతన్ పాఠశాలలో 10 సంవత్సరాల నుండి 15 సంవత్సరాల పిల్లలకు టీడీ వ్యా క్సిన్ వేయించడం జరిగిందని పాఠశాల కరస్పాండెంట్ రేణు కుమార్ తెలిపారు. ధనుర్వాతము, పొడి దగ్గు, ఇన్ఫెక్షన్ లాంటి వ్యాధులు రాకుండా ప్రతి ఒక్కరు తమ పిల్లలకు టిడి వ్యాక్సిన్ వేయించాలని ఏఎన్ఎం శ్యామల, మాధవి సూచించారు.ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు అశోక్ యాదవ్ ఉన్నారు.



## ఎరువుల పంపిణీలో అక్రమాలు జరగకుండా చూడాలి



**బోధన్, నవంబర్17 ప్రభాతవార్త :**
బోధన్ మండలం సంగం గ్రామంలోని రైతు వేదికలో యాసంగి సాగు సీజన్ లో ఎరువుల డీలర్లు యూరియాను రైతులకు చేరవేయడంలో ఇబ్బందులు తలెత్తకుండా తగిన జాగ్రత్తలు తీసుకుని పంపిణీ చేయాలని జిల్లా వ్యవసాయాధికారి తిరుమల ప్రసాద్ పేర్కొన్నారు. గురువారం నియోజకవర్గంలోని ఆయా మండలాలకు చెందిన ఎరువులు, విత్తనాలు, పురుగు మందుల డీలర్లు, ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల సీఈవో లతో యాసంగి ఎరువుల ప్రణాళికలపై ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎరువులను ఇష్టానుసారంగా అమ్మకాలు జరిపితే చట్టరీత్యా చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బోధన్ ఏడీఏ సంతోష్ , జిల్లా వ్యవసాయ కార్యాలయం ఏడీఏ వాజిద్ హుస్సేన్, టెక్నికల్ ఏవోలు, మండల వ్యవసాయాధికారులు లక్ష్మీకాంత్ రెడ్డి, వ్యవసాయ విస్తరణ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## కళాకారులకు ప్రోత్సాహం అందించాలి



**ఆర్మూర్, ప్రభాతవార్త:**
ఆర్మూర్ మండల కార్యాలయంలో మండల స్థాయి కలోత్సవాలు నిర్వహించడం జరిగింది ఇట్టి కార్యక్రమానికి ముఖ్య అతిథి గా ఎంపీపీ పస్కా నర్సయ్య పాల్గొని. మాట్లాడారు కళ మానవ జీవన ప్రతిభింభం ,ప్రాచీన కాలం నుండి కూడా తెలంగాణ రాష్ట్రంలో కళకు అగ్రస్థానం ఉంది.సమాజ పురోగతికి కళాకారుని పురోగమన ఆలోచన విధానం తోడైతే ఆ సమాజము అభివృద్ధిలో ఉరకలు వేస్తుంది, అని అన్నారు అనంతరం ప్రథమ ద్వితీయ స్థానాలు పొందిన విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేశారు. పెయింటింగ్ లో సఫనాజ్ . జెడ్ పి హెచ్ ఎస్ స్కూల్ రక్షపతి ట్రైబల్ వెల్ఫేర్ స్కూల్ సింగింగ్‌లో గంగా. ప్రజ్ఞ స్కూల్ నవీన్. ట్రైబల్ వెల్ఫేర్ స్కూల్ ఫ్లోక్ డ్యాన్స్‌లో తనుశ్రీ, జెడ్ పి హెచ్ ఎస్ మంథని శ్రీవల్లి.. జెడ్‌పిహెచ్ఎస్ గర్ల్స్ క్లాసికల్ డాన్స్‌లో. గంగప్రసన్న...ప్రజ్ఞ స్కూల్ కీర్తి. కేజీబీవీ ప్రథమ ద్వితీయ స్థానాలు కైవసం చేసుకున్నారు కార్యక్రమానికి న్యాయనిర్ణేతలుగా కోకిల నాగరాజు,సౌడ రవి నాగుల రాజేందర్ గోవర్ధన్, వర ప్రసాద్. బాధ్యత వహించారు ఈ కార్యక్రమంలో ఏంఈవో రాజాగంగారాం. టిఆర్ఎస్ నాయకులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు

## సాలూర తహసీల్దార్ కార్యాలయాన్ని పరిశీలించిన అదనపు కలెక్టర్

**బోధన్, నవంబర్17 ప్రభాతవార్త :**
సాలూర మండల కేంద్రంలో నూతనంగా ఏర్పాటు చేయబోతున్న తహసీల్దార్ కార్యాలయ భవనాన్ని గురువారం నిజామాబాద్ జిల్లా అదనపు కలెక్టర్ చంద్రశేఖర్ సంద ర్శించారు. నవంబర్ 21న ఉమ్మడి నిజామాబాద్ జిల్లా ఎమ్మెల్సీ కవిత చేతుల మీదుగా ప్రారంభోత్సవ కార్యక్రమం నిర్వహిస్తున్న నేపథ్యంలో చేపడుతున్న పనులను పరిశీలించి, వేగవంతం చేసి పూర్తి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో బోధన్ ఆర్డీవో రాజేశ్వర్, రైసస మాజీ కన్వీనర్ బుద్దె రాజేశ్వర్, మార్కెట్ కమిటి వైస్ చైర్మన్ షకీల్, సురేష్, సాయిలు, ఖాజాపూర్ సర్పంచ్ నాగయ్య, వెంకట్‌పటేల్, నాయకులు పాల్గొన్నారు.



# అక్రమాలపై.. "త్రినేత్రం"



- పీడీఎస్, సీఎంఆర్

**అక్రమాలపై ప్రభుత్వం కన్నెర్ర**
- రంగంలోకి ఇంటెలిజెన్స్
- అక్రమార్కుల చిట్టా తయారు
- వర్ని అక్రమార్కుడిపై నజర్
- ప్రభుత్వానికి నివేదిక
- బియ్యం స్మగ్లర్లపై చర్యలకు సిఫారసు

**నిజామాబాద్ ప్రతినిధి – ప్రభాతవార్త**
తెగించిన బియ్యం స్మగ్లర్లపై ఉక్కుపాదం మోపేలా... దొంగ దందాలు చేస్తున్న ప్రజా ప్రతినిధుల గుండెల్లో రైళ్లు పరుగెత్తించేలా... ప్రజా పంపిణీ వ్యవస్థకు చెదలు పట్టిస్తున్న అక్రమార్కుల భరతం పట్టే దిశగా అడుగులు పడుతున్నాయి. జిల్లాలో పెట్రేగిపోతున్న పీడీఎస్ బియ్యం అక్రమ రవాణా ముఠా కట్టడికి చర్యలు జరుగుతున్నాయి." వార్త" దిన పత్రిక కథనాలకు స్పందనగా ఇంటెలిజెన్స్ రంగంలోకి దిగింది. ప్రభుత్వ పెద్దల ఆదేశాలతో బియ్యం స్మగ్లింగ్ దందాపై ఆరా తీస్తోంది. ఇప్పటికే బియ్యం స్మగ్లర్ల చిట్టాను ఇంటెలిజెన్స్ అధికారులు తయారు చేశారని విశ్వసనీయ సమాచారం. ఉమ్మడి జిల్లాలోని బినామీ రైస్ మిల్లుల జాబితా సైతం నివేదికలో పొందుపర్చారని వినికిడి. ఏ ప్రాంతాలను అక్రమ దందాకు ఎంచుకున్నారనే కోణంలో వివరాల సేకరణ జరిగినట్టు తెలుస్తోంది. పీడీఎస్ బియ్యం సేకరణ గ్రామల్లో ఎలా జరుగుతుంది? ఎవరు దీనిని నిర్వహిస్తున్నారు? ఎవరికి చేరవేస్తున్నారు? అక్కడి నుంచి ఎలా తరలిస్తున్నారు. తరలింపులో ఎవరు కీలకంగా ఉన్నారు? ఏ రైస్ మిల్లులో బియ్యం రీసైక్లింగ్ జరుగుతోంది? రీసైక్లింగ్ బియ్యం మళ్ళీ ఎలా రేషన్ దుకాణాల్లోకి వస్తుంది? మిగిలిన బియ్యం మహారాష్ట్రకు ఎలా తరలిస్తున్నారు? అక్రమ సొమ్ము ఏ రూపంలో పొందుతున్నారనే కోణంలో నివేదిక రూపకల్పన జరిగినట్టు భోగట్టా. వీటితోపాటు ఈ మధ్య ప్రచురితమైన "వార్త" దిన పత్రిక, ఇతర పత్రికల కథనాలను సైతం ప్రభుత్వానికి పంపించారని తెలిసింది. అక్రమాలతో నెలకు ఎంత నష్టం జరుగుతుందనే అంచనా సైతం వేస్తున్నారని వినికిడి. అంతేకాకుండా సీ ఎం ఆర్ ధాన్యం ఏ ఏ రైస్ మిల్లులకు కేటాయింపులు చేశారు? వారు కేటాయించిన మిల్లులో కాకుండా ఇంకెక్కడా మిల్లింగ్ చేయిస్తున్నారు? అధికారిక పాత్రల్లో ఎలా చూపిస్తున్నారు? కేటాయింపులైన రైస్ మిల్లులు అసలు ఉన్నాయా? మరోచోట మిల్లింగ్ చేస్తున్నా బినామీ రైస్ మిల్లులనే ఎందుకు అక్రమార్కులు ఎంచుకున్నారు? ఆ మిల్లులు ఎవరివి? వీరికి చెల్లింపులు ఎన్ని జరిగాయి? గత ఏడాది కేటాయింపుల మిల్లింగ్ పూర్తి చేశారా? మిల్లింగ్ పూర్తి చేయని నిల్వలు అసలు ఉన్నాయయా? నిల్వలపై బ్యాంకు లోన్లు తీశారా అనే కోణంలో వివరాల సేకరణ జరుగుతోందని సమాచారం.

**వర్నిపై నజర్:**
వర్నికి చెందిన ఓ ధాన్యం వ్యాపారి పీడీఎస్, సిఎంఆర్ అక్రమాల్లో ఆరితేరారని ఇంటెలిజెన్స్ కనిపెట్టినట్టు విశ్వసనీయ సమాచారం. అన్ని తానై కామారెడ్డి జిల్లా నుంచి సిఎంఆర్ ధాన్యం నిజా మాబాద్ జిల్లాలోని వర్ని మండల కేంద్రానికి దగ్గరున్న ఓ రెండు గ్రామ రైస్ మిల్లులకు తరలిస్తున్నాడని గుర్తించినట్టు తెలుస్తోంది. కామారెడ్డి జిల్లాలో కేటాయించిన సీఎంఆర్ ధాన్యం ఆ జిల్లాలోని కేటాయించిన రైస్ మిల్లులకు తరలించాలనే నిబంధన తుంగలో తొక్కడం గుర్తించారు. రెండ్రోజుల కిందట కామారెడ్డి జిల్లాలోని పిట్లం మండలం గౌరారం కొనుగోలు కేంద్రం నుంచి ధాన్యం నిల్వలతో బయలుదేరిన లారీ అదే మండలంలోని రాంపూర్ లోగల బాలాజీ బిన్నీ రైస్ మిల్లులో ధాన్యం దించాల్సి ఉంది. కానీ లారీ వర్ని వైపు వస్తూ నసురుల్లాబాద్ వద్ద బోల్తా పడింది. దీంతో సి ఎం అర్ ధాన్యం అక్రమ తరలింపు వ్యవహారం ప్రమాదంలో బట్టబయలు అయింది. దీంతో సదరు అక్రమ మిల్లింగ్ వ్యాపారి మీడియా, మార్కెట్ కమిటీ ప్రతినిధులను, అధికారులను మచ్చిక చేసుకొని గండం గట్టెక్కాడు. మరో లారీలో శరవేగంగా ధాన్యం తరలించి, అక్కడి నుంచి మయం అయ్యాడు. గుట్టుచప్పుడు కాకుండా వర్ని దగ్గరలోని తన బినామీ రైస్ మిల్లుకు చేరు కున్నాడు. అయినా ఈ విషయం బయటకు పొక్కడంతో, ఇంటె లిజెన్స్ రంగంలోకి దిగినట్టు తెలిసింది. అక్రమ తరలింపు వ్యవ హారం లోతుగా ఆరా తీశారని, సంబంధిత పీడీఎస్, సీ ఎం ఆర్ స్మగ్లర్ వివరాలు సేకరించారని సమాచారం. లారీ బోల్తా పడిన ఫోటోలు, వే బిల్లు సేకరించారని, రేపోమాపో సదరు అక్రమ మిల్లింగ్ వ్యాపారి భాగోతం బట్టబయలు చేయొచ్చని విని పిస్తోంది. వర్ని కేంద్రంగా ఇంత జరుగుతున్నా, స్థానిక పోలీసులు ఏం చేస్తున్నారనే కోణంలో ఇంటెలిజెన్స్ ఆరా చేసినట్టు ప్రచారం జరుగుతోంది. వర్ని పోలీసులు సైతం రంగంలోకి దిగితే అక్రమ వ్యాపారి కథ కంచికి చేరడం ఖాయమే. అదే జరిగితే జిల్లాలోని ఇతర అక్రమార్కుల గుండెల్లో రైళ్లు పరుగెత్తి, కొంతనైనా పీడీఎస్, సీఎంఆర్ లలో అక్రమాలకు అడ్డుకట్ట పడనుందని ప్రతిపక్షాల నాయకులు అంటున్నారు. క్రమార్కులపై చర్యలు తీసుకోవాలని, ప్రజా పంపిణీ వ్యవస్థ బలోపేతం చేయాలని, ధాన్యం పక్కదారి పట్టకుండా చూడాలని డిమాండ్ చేస్తున్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ అక్రమాలను క్షమించనని, కుటుంబ సభ్యులు తప్పు చేసిన దండన తప్పదని తరచూ అంటూంటారు. అయినా ప్రజా ప్రతినిధులు, టిఆర్ఎస్ నాయకులు దర్జాగా దొంగ దందాలకు దిగడం విస్తురేపుతోంది.ఈ పరిస్థితుల్లో ఆధారాలు, ఇంటెలిజెన్స్ సమాచారం బలంగా ఉండటంతో ప్రభుత్వం ఎలాంటి కఠిన చర్యలకు దిగుతుందో వేచి చూడాలి మరి.

## గడప గడపకు కేసీఆర్ సంక్షేమ ఫలాలు

**బోధన్, నవంబర్17 ప్రభాతవార్త :**
గడప గడపకు కేసీఆర్ సంక్షేమ ఫలాలు చేరుతున్నాయని బోధన్ ఎమ్మెల్యే షకీల్ అమెర్ పేర్కొన్నారు. గురువారం మన ఊరు మన ఎమ్మెల్యే కార్యక్రమం రెండో విడతలో భాగంగా బోధన్ నియోజకవర్గం నవిపేట్ మండలంలోని నాడాపూర్, జన్నేపల్లి గ్రామాలలో పర్యటించారు. ప్రజలతో మాట్లాడి సమస్యలను తెలుసుకుని, పరిష్కరిస్తానని హామీ ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే షకీల్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి కేసీఆర్ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్రంలో ఎన్నో సంక్షేమ పథకాలు అమలు చేయడం జరిగిందన్నారు. కుల మతాలకు అతీతంగా రెసిడెన్షియల్ పాఠశాలలు ఏర్పాటు చేసి ఒక్కో విద్యార్థికి లక్ష ఇరవై ఐదు వేల రూపాయలు ఖర్చు చేసి, అన్ని వసతులతో సౌక ర్యాలు కల్పించి, నాణ్యమైన వి ద్యను అందిస్తున్నామని తెలి పారు. గడప గడపకు కేసీఆర్ ప్రవేశ పెట్టిన సంక్షేమ పథకాలు చేరడం జరిందన్నారు. ఈ కార్యక్రమంలో తెరాస నాయకులు, ప్రజలు పాల్గొన్నారు.



## 'ఎన్నికల హామీలను నెరవేర్చాలి'

**బాన్సువాడ నవంబర్ 17 ప్రభాతవార్త**
టిఆర్ఎస్ ప్రభుత్వం ఎన్నికలు వచ్చినా అవి మేరకు రైతులకు రుణమాఫీ చేయాలని కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో గురువారం డిమాండ్ చేశారు. వర్ని మండల కేంద్రంలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న 2011 ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ నుండి పోటీ చేసిన అభ్యర్థి %ಡ%మాజీ ఎంపీపీ శ్రీనివాస్ గౌడ్ , పిసిసి డెలిగేట్ డాక్టర్ కూనీపూర్ రాజారెడ్డి , డిసిసి ప్రధానకార్యదర్శి సురేష్ బాబా. 2018 అసెంబ్లీ ఎన్నికల్లో రైతుకు లక్ష రూపాయల రుణమాఫీ చేస్తానని మాయ మాటలు చెప్పి రెండవసారి అధికారులంలోకి వచ్చిన కేసీఆర్ ప్రభుత్వం ఇప్పటివరకు పూర్తి లక్ష రూపాయల రుణమాఫీ చేయకుండా కాలయాపన చేస్తూ రైతులను ఇబ్బంది పెడుతున్నారు కాబట్టి కాంగ్రెస్ పార్టీ తరపున లక్ష రూపాయల పూర్తి రుణమాఫీ చేసి రైతులను ఆదుకోవాలని అన్నారు. అదే విధంగా నిరుద్యోగ భృతి అని యువతకు హామీ ఇచ్చి నిరుద్యోగ భృతి ఊసే లేదు మన మందరం పోరాడి కొట్లాడి నీళ్లు, నిధులు, నియామకాలని చెప్పి తెలంగాణ సాధనలో ప్రతి ఒక్కరం భాగస్వాములమై మా కాంగ్రెస్ పార్టీ తెలంగాణ ఇస్తే ఇప్పుడు కెసిఆర్ తన కుటుంబం కోసమే తప్ప ప్రజల కోసం లేదు. రైతులను,యువతను మోసం చేస్తున్నారు అని మండ పడ్డారు. తాను చెప్పిన వాగ్దానాలను నెరవేర్చే ప్రయత్నం చేయడం లేదు కాబట్టి రైతుల రుణమాఫీ, నిరుద్యోగ భృతి ఇచ్చే వరకు కాంగ్రెస్ పార్టీ పక్షాన రైతుల కొరకు, యువకుల కొరకు పోరాటం చేస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బాన్సువాడ అసెంబ్లీ యూత్ కాంగ్రెస్ సోషల్ మీడియా కోఆర్డినేటర్ బోయిడి లక్ష్మణ్ ముదిరాజ్, సీనియర్ నాయకులు ప్యాట్లలక్ష్మయ్య,భూమరెడ్డి,పీర్యా,రాములునాయక్,పాల్గొన్నారు.



## ఎంపిఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో..

# ప్రతి కార్యకర్తకూ ప్రమాద బీమా

**బోధన్, నవంబర్17 ప్రభాతవార్త :**
ఎంపిఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో భారతీయ జనతా పార్టీ బోధన్ నియోజకవర్గానికి చెందిన ప్రతి కార్యకర్తకు ప్రమాద భీమా కల్పించడం జరుగుతుందని ఫౌండేషన్ వ్యవస్థాపకుడు, బీజేపీ సీనియర్ నాయకుడు మేడపాటి ప్రకాష్ రెడ్డి పేర్కొన్నారు. గురువారం పట్టణంలోని పార్టీ కార్యాలయంలో తపాల శాఖ, టాటా ఏఐజి సంయుక్తంగా ప్రమాద భీమా పథకం కల్పిస్తున్న నేపథ్యంలో బీజేపీ పార్టీ శ్రేణులకు, బూత్ స్థాయి కార్యకర్తలకు ప్రమాదభీమా చేయించి, కార్డులను వారికి అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా మేడపాటి ప్రకాష్ రెడ్డి మాట్లాడుతూ కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం దేశంలోని ప్రతి ఒక్కరికి భీమా ఉండాలనే సంకల్పంతో ప్రమాద భీమా పథకం ప్రవేశపెట్టడం జరిగిందన్నారు. పార్టీ కోసం అహర్నిశలు కష్టపడుతున్న ప్రతి కార్యకర్తకు, వారి కుటుంబానికి ధీమా కల్పించాలనే ఉద్దేశంతో ప్రమాద భీమా చేయిస్తున్నట్లు పేర్కొన్నారు. నియోజకవర్గంలోని 6000 మంది కార్యకర్తలకు భీమా సౌకర్యం కల్పిస్తున్నట్లు తెలిపారు. ప్రతి కార్యకర్త తప్పనిసరిగా ప్రమాధభీమా చేయించుకోవాలని, తెలియని వారికి అవగాహన కల్పించాలని సూచించారు. అనంతరం బీజేపీ నాయకుడు మోహన్ రెడ్డి




మాట్లాడుతూ కార్యకర్తలందరికి తపాల శాఖ ద్వారా పది లక్షల ప్రమాద భీమా సౌకర్యం కల్పించి, వారి కుటుంబాలకు ధీమా ఇస్తున్న ఎం.పి.ఆర్.ఫౌండేషన్ వ్యవస్థాపకుడు మేడపాటి ప్రకాష్ రెడ్డి కి అభిబంధనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో భీమా శాఖ అధికారి మదన్ మోహన్, బీజేపీ అసెంబ్లీ కన్వీనర్ శ్రీధర్, జిల్లా ప్రధాన కార్యదర్శి సుధాకర్ చారి, పట్టణ కార్యదర్శులు హరి, వాసు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## బోధన్ మండల విద్యాశాఖాధికారిగా నాగ్‌నాథ్

**బోధన్, నవంబర్17 ప్రభాతవార్త :**
బోధన్ మండల విద్యాశాఖాధికారిగా నాగ్‌నాథ్ భాద్యతలు తీసుకోవడం జరిగింది. నిజమాబాద్ జిల్లా విద్యాశాఖ అధికారి ఆదేశాల మేరకు గురువారం బోధన్ మండల విద్యాధికారిణి శాంతకుమారి నుంచి బోధన్ మండల విద్యాశాఖ అధికారిగా బాధ్యతలు తీసుకున్నారు. ఈ సందర్భంగా విద్యా శాఖాధికారి నాగ్‌నాథ్ మాట్లాడుతూ



ఉపాధ్యాయులందరి సహాయ సహకారాలతో మండల విద్యా వ్యవస్థను పటిష్ట పరిచేందుకు కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ సంఘాల నాయకులు, సీఆర్పీలు పాల్గొన్నారు.

## రైతులకు ఇబ్బందులు కలగకుండా కోనుగోలు చేస్తాం

**నిజాంసాగర్ నవంబర్17, ప్రభాతవార్త:**
రైతులకు ఇబ్బందులు కలగకుండా వరి ధాన్యమును కోనుగోలు చేస్తామని అచ్చంపేట్ సింగల్ విండో చైర్మన్ నర్సింహారెడ్డి అన్నారు. గురువారం నిజాంసాగర్ మండలంలోని మాగి, వెల్గనూర్, ఆరేడు బ్రహ్మన్‌పల్లి గ్రామాలలోని వరి ధాన్యం కోనుగోలు కేంద్రాలను పరిశీలించారు. ఈ



సందర్భంగా రైతులకు కోనుగోలు కేంద్రానికి తీసుకువచ్చిన వరి ధాన్యాన్ని వరుస క్రమంలో కోనుగోలు చేయాలని సిబ్బందిని ఆదేశించారు. రైతులకు ఇబ్బందులు కలగకుండా ఎప్పటికప్పుడు కోనుగోలు చేయాలని సూచించారు. వరి ధాన్యం కాంటాలు కాగానే దీనికి సంబంధించిన ధ్రువపత్రాలు రైతులు సెంటర్ ఇంచార్జి కి అందజేయాలన్నారు. చైర్మన్ వెంట మండల ఉపసర్పంచ్ ల పోరం అధ్యక్షులు హన్మంత్ రెడ్డి తదితరులు పాల్గోన్నారు.

# సీఎం, మంత్రి చిత్రపటాలకు పాలాభిషేకం

**భీమ్‌గల్ ప్రభాతవార్త**
బాల్కొండ మండల కేంద్రంలో గురువారం ముఖ్య మంత్రి కేసీఆర్, రాష్ట్ర రోడ్లు,భవనాల శాఖ మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి చిత్రపటాలకు పాలాభి షేకం చేయడం జరిగిందని బాల్కొండ, ముప్కాల్, మెండోరా, ఏర్గట్ల మండల పార్టీ అధ్యక్షులు తెలిపారు. ఈ సందర్భంగా నాలుగు మండలాల ఎంపీపీలు, జడ్పీ టీసీలు, మార్కెట్ కమిటీ చైర్మన్లు, సొసైటీ చైర్మన్లు, సర్పంచ్లు, ఎంపీటీసీలు, ప్రధాన కార్యదర్శిలు, నాయకులతో కలిసి విలేకరుల సమావేశం నిర్వహించి వారు మాట్లాడారు. రాష్ట్ర రోడ్లు భవనాల శాఖ మంత్రి వేముల ప్రశాంత్ ప్రత్యేక చొరవ తీసుకుని బాల్కొండ నియోజకవర్గానికి రెండో అగ్నిమాపక కేంద్రం (ఫైర్ స్టేషన్) ను మంజూరు చేయడం సంతోషకరమని బాల్కొండ నియోజకవర్గ ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారని వారు తెలిపారు. నాలుగు మండల ప్రజల తరుపున ముఖ్య మంత్రి కేసీఆర్,మంత్రి ప్రశాంత్ రెడ్డి గార్లకు కృతజ్ఞతలు తెలుజేస్తున్నామని వారు తెలిపారు.గతంలో చాలా ఇబ్బందులు ఎదుర్కొవలసి పరిస్థితి ఉండేదని, ఇప్పుడు బాల్కొండ కేంద్రానికి అగ్నిమాపక కేంద్రాన్ని మంజూరు చేయడం వల్ల ఏదైనా ప్రమాదం జరిగినపుడు దగ్గరలోనే అగ్నిమాపక కేంద్రం ఉండడం వల్ల ప్రమాదాలు, ఆస్తినష్టం జరుగకుండా ఉంటుందని తెలిపారు. ముఖ్యమంత్రి కేసీఆర్ చేస్తున్న అభివృద్ధి పనులు యావత్ తెలంగాణ ప్రజలు కేసీఆర్ వెంటే మొగ్గుచూపుతున్నారని మొన్న జరిగిన మునుగోడు ఉపఎన్నికలే విజయం ఉదాహరణ అని అన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్,మంత్రి ప్రశాంత్ రెడ్డిలకు ప్రజల ఆశీర్వాదం ఉంటుందని, బాల్కొండ నియోజకవర్గ ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మం డల పార్టీ అధ్యక్షులు బద్దం ప్రవీణ్ రెడ్డి,ముస్కు భూమే శ్వర్ రెడ్డి,నాగం పేట్ శేఖర్ రెడ్డి, ఎంపీపీలులావణ్య-లింగాగౌడ్, పద్మ - వెంకట్ రెడ్డి, సుకన్య - కమలాకర్, జడ్పీటీసీ సభ్యులు బద్దం నర్సవ్వ - నర్సా రెడ్డి, తలారి గంగాధర్, వైస్ ఎంపీపీ శ్రీకాంత్ యాదవ్, నియోజకవర్గ సమన్వయ కమిటీ సభ్యులు తౌటు గంగాధర్, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి పు ప్పాల విద్యాసాగర్, గ్రామ శాఖ అధ్యక్షుడు సాగర్ యాదవ్ ,రైతు బంధు మండల అధ్యక్షులు నాగులపల్లి రాజేశ్వర్, వేల్పూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ అరుణ-నవీన్ గౌడ్, సొసైటీ చైర్మన్లు నాగులపల్లి సూరజ్ రెడ్డి, జక్క రాజేశ్వర్, సర్పంచ్లు భూస సునీత-నరహరి, మంథని చిన్నయ్య, నోముల రవి, మానేటి తులసి-నాగభూషణం, ఎంపీటీసీలు మామిడి దివ్యా-రాకేష్, కన్న లింగవ్వ - పోశెట్టి, ఈపీ నారాయణ, కో ఆప్షన్ సభ్యులు సయ్యద్ ఫయాజ్ అలీ, ఉపసర్పంచిలు షేక్ వాహబ్, న్యావానంది రాజేందర్, జాపు మల్లేష్, చించు శ్రీనివాస్ గౌడ్, గ్రామ శాఖ అధ్యక్షులు ఎంబరి శరత్, కోటగిరి శ్రీకాంత్ చారి, ఎంబరి నర్సయ్య,పెద్ది



మోహన్, న్యావానంది సాయన్న, మాజీ ఎంపిపి కిషన్, మాజీ ఎంపీటీసీ మహమ్మద్ ఇఫ్తాకరోద్దీన్, మాజీ కో ఆప్షన్ సభ్యులుషాహిద్, డైరెక్టర్లు డాక్టర్ ప్రసాద్ గౌడ్, సయ్యద్ మాజారోద్దీన్, వార్డు సభ్యులు గాండ్ల రాజేష్, సయ్యద్ రియాజ్ అలీ, మండల నాయకులు ద్యావతి మురళీ, గడ్డం మహేష్, తోపారం గంగాధర్, గాండ్ల హరీష్, దుదాటి సూర్యప్రకాష్, కొండ అశోక్, ద్యావతి పోశెట్టి, పోలేపల్లి లక్ష్మీ నారాయణ, జక్క రాజారెడ్డి, జెట్టి జనార్దన్, గడ్డం రవి, షేక్ ఆరిఫ్, ముప్పారం రాము, సల్లాఉద్దీన్, జున్ను కిషోర్ గౌడ్, మగ్గిడి రాయదాసు, బోజిగోళ్ల ఎర్రన్న, సెలిమేల సాయన్న, సంతోష్, సతీష్ రావు, రాకేష్, తెడ్డు చక్రి, మహమ్మద్ జవీద్, బోజిగోళ్ల నర్సయ్య, కార్యకర్తలు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# బాల్కొండ నియోజకవర్గంలో అగ్నిమాపక కేంద్రం

**కమ్మర్‌పల్లి, ప్రభాతవార్త :**
బాల్కొండ నియోజకవర్గానికి రెండో అగ్నిమాపక కేంద్రంను మంజూరు చేయడం పట్ల బాల్కొండ నియోజకవర్గ ప్రజలు హర్షం వ్యక్తం చేశారు.బాల్కొండ,ముప్కాల్,మెండోర,ఏర్గట్ల నాలుగు మండలాల ప్రజల తరుపున కృతజ్ఞతలు తెలియజేస్తూ ముఖ్య మంత్రి కేసీఆర్,మంత్రి ప్రశాంత్ రెడ్డి చిత్రపటాలకు గురువారం పాలాభిషేకం చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ.. మంత్రి వేముల ప్రశాంత్ ప్రత్యేక చొరవతోనే బాల్కొండ నియోజకవర్గంలో ఫైర్ స్టేషన్ మంజూరైందని తెలిపారు.దగ్గర్లోనే అగ్నిమాపక కేంద్రం ఉండడం వల్ల ప్రమాదాలు,ఆస్తినష్టం జరుగకుండా ఉంటుందని వారు తెలిపారు. ముఖ్యమంత్రి కేసీఆర్ చేస్తున్న అభివృద్ధి పనులకు యావత్ తెలంగాణ ప్రజలు కేసీఆర్ వెంటే మొగ్గుచూపుతున్నారని అన్నారు. ఈకార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు బద్దం ప్రవీణ్ రెడ్డి,ముస్కు భూమేశ్వర్ రెడ్డి, నాగంపేట్ శేఖర్ రెడ్డి, ఎంపీపీలు లావణ్యలింగాగౌడ్, పద్మ వెంకట్ రెడ్డి, సుకన్య కమలాకర్, జడ్పీటీసీ సభ్యులు బద్దం నర్సవ్వ నర్సారెడ్డి, తలారి గంగాధర్,వైస్ ఎంపీపీ శ్రీకాంత్ యాదవ్, నియోజకవర్గ సమన్వయ కమిటీ సభ్యులు తౌటు గంగాధర్, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి పుప్పాల విద్యా



సాగర్, గ్రామ శాఖ అధ్యక్షుడు సాగర్ యాదవ్, రైతు బంధు మండల అధ్యక్షులు నాగులపల్లి రాజేశ్వర్, వేల్పూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ అరుణనవీన్ గౌడ్, సొసైటీ చైర్మన్లు నాగులపల్లి సూరజ్ రెడ్డి, జక్క రాజేశ్వర్,సర్పంచ్లు భూస సునీత నరహరి, మంథని చిన్నయ్య, నోముల రవి, మానేటి తులసినాగభూషణం, ఎంపీటీసీలు మామిడి దివ్యారాకేష్, కన్న లింగవ్వపోశెట్టి,ఈపీ నారాయణ, కోఆప్షన్ సభ్యులు సయ్యద్ ఫయాజ్ పాల్గొన్నారు.

# బాధిత కుటుంబాలకు పరామర్శ





**కోటగిరి/రుద్రూర్/వర్ని, ప్రభాతవార్త**
బాన్సువాడ నియోజకవర్గం కోటగిరి,రుద్రూర్,వర్ని మండలాల్లో పలువురిని ఉమ్మడి నిజామాబాద్ జిల్లా డీసీసీబీ చైర్మన్ పోచారం భాస్కర్ రెడ్డి పరామర్శించిచారు. కోటగిరి మాజీ వైస్ ఎంపీపీ వల్లేపల్లి శ్రీనివాస్ రావ్ తండ్రి, కోటగిరి ఎంపీపీ వల్లేపల్లి సునీత శ్రీనివాస్ మామ వల్లేపల్లి రామారావ్ అనారోగ్యం వలన మరణించడంతో వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. కోటగిరి తెరాస పార్టీ కార్యకర్త తెల్ల సాయిలు గుండె పోటు తో మరణించడం వలన ఈరోజు వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. సోంపుర్ మాజీ సర్పంచ్ త్రయంబక్ రావ్ పటేల్మరణించడం వలన ఈరోజు వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. రుద్రూర్ సొసైటీ చైర్మన్ సంజీవ రెడ్డి మాతృమూర్తి కళావతి అనారోగ్యం వలన మరణించడంతో ఈరోజు వారి కుటుంబ సభ్యులను పరా మర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. జాకోరా సొసైటీ చైర్మన్ కృష్ణారెడ్డి తండ్రి సాయి రెడ్డి గారు అనారోగ్యం వలన మరణిం చడంతో ఈరోజు వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఆయా మండలాల ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

# తలసేమియా చిన్నారుల ప్రాణాలను కాపాడాల్సిన బాధ్యత సమాజానిదే

**కామారెడ్డి, ప్రభాతవార్త**
కామారెడ్డి జిల్లా కేంద్రంలో ఈనెల 21వ తేదీ సోమ వారం రోజున ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 03 గంటల వరకు తలసేమియా వ్యాధితో బాధపడుతున్న చిన్నారుల కోసం మెగా రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని ఆలయ సేవకులు ఏర్పాటు చేసిన సమావేశంలో తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తలసేమియా వ్యాధితో బాధపడే చిన్నారులకు ప్రతి 20 రోజులకు ఒకసారి ఒక యూనిట్ రక్తం అవసరం ఉంటుందని,రక్తదాత ఒక యూనిట్ రక్తదానం చేయడం వల్ల 20 రోజుల పాటు ఒక చిన్నారి ప్రాణాలను కాపాడిన వారవుతారన్నారు. కామారెడ్డి జిల్లా వ్యాప్తంగా ఉన్న యువతీ




యువకులు,రక్తదాతలు ముందుకు వచ్చి రక్తదానం చేసి ప్రాణదాతలు కావాలన్నారు. రక్తదానం చేసేవారు 9492874006 కి సంప్రదించాలన్నారు. రక్తదాన శిబిరము విజయవంతం చేయడానికి స్వచ్ఛందంగా తన ఆటో ద్వారా ప్రచారానికి ముందుకు వచ్చిన దోమకొండకు చెందిన తాహెర్ అభినందించడం జరి గింది. ఈ కార్యక్రమంలో ఆర్కే విద్యా సంస్థల సీఈవో జైపాల్ రెడ్డి,రెడ్ క్రాస్ మరియు ఐవిఎఫ్ తెలంగాణ రాష్ట్ర రక్తదాతల సమన్వయకర్త డాక్టర్ బాలు, ఐవిఎఫ్ జిల్లా అధ్యక్షుడు విశ్వ నాథుల మహేష్ గుప్తా,కల్కి ఆలయ సేవకులు ఎర్రం చంద్రశేఖర్ ఎర్రం నారాయణ ఎర్రం విజయ్ కుమార్ ఎర్రం వినోద్,నవీన్‌లు పాల్గొన్నారు.

## పోస్టల్ స్కీంలను ఉపయోగించుకోవాలి

**భీంగల్ టౌన్, ప్రభాతవార్త**
కేంద్ర ప్రభుత్వం పోస్టల్ శాఖ ద్వార అమలు చేస్తున్న పథకాలను ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని అసిస్టెంట్ సూపరింటెండెంట్ ఆఫ్ పోస్ట్ ఆఫీస్ ఆర్మూర్ వై.సురేఖ తెలిపారు. బుధవారం భీంగల్ కృష్ణవేణి టాలెంట్ స్కూల్ లో పోస్టల్ పథకాలపై స్టూడెంట్స్‌తో పాటు టీచర్స్ కు అవగాహన కల్పించారు. సుకన్య సమృద్ధి, రికరింగ్ డిపాజిట్, ఇన్సూరెన్స్, ఐపీపీబీ బ్యాంకు సేవలు, ఆధార్ సర్వీస్, డిజి టల్ చెల్లింపులు, ఆక్సిడెంట్ ఇన్సూరెన్స్, గ్రూప్ ఇన్సూరెన్స్ తదితర పతకాలపై అవగాహన అందించారు. మెరుగైన సేవల కొరకు తపాలా పతకాల్లో చేరాలని కోరారు. ఈ కార్యక్రమం లో సబ్ పోస్ట్ మాస్టారు మదన్ లాల్, చంద్రశేఖర్, రాజశేఖర్, క్రాంతి, బాలకృష్ణ, కృష్ణమూర్తి, ప్రధానోపాధ్యాయులు నర్సయ్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## న్యాయం చేయాలని భర్త ఇంటి ఎదుట బైఠాయింపు

**భీంగల్ టౌన్, ప్రభాతవార్త**
తనకు న్యాయం చేయాలని డిమాండ్ చేస్తూ భర్త ఇంటి ఎదుట మహిళ సంఘాల సభ్యులతో కలిసి బైఠాయించిన సంఘటన బుధవారం భీంగల్ లో జరిగింది. బాధిత మహిళ తెలిపిన వివరాల ప్రకారం భీంగల్ కు చెందిన హరీష్ బాపూజీ నగర్ కాలనీ కి చెందిన స్నేహను 2015 లో ప్రేమవివాహం చేసుకున్నాడు. వీరి వివాహన్ని ఇరు కుటుంబాలు అంగీకరించారు. కొంతకాలం పాటు సంతోషంగా ఉన్న వీరికి ఇద్దరు కూతుళ్లు జన్మించారు. ఇద్దరు కూతుళ్ళే కావడం తో స్నేహకు కష్టాలు మొదలయ్యాయి. స్నేహ ను ఇంట్లో నుండి బయటకు గేంటేసి హరీష్ కు తల్లితండ్రులు రెండోవివాహం చేశారు. ప్రేమ వివాహం చేసుకుని తనకు అన్యాయం చేసిన భర్త, అత్త, మామ లపై చర్యలు తీసుకుని తనకు న్యాయం చేయాలనీ డిమాండ్ చేశారు. తనకు న్యాయం జరిగే వరకు మహిళ సంఘాల సభ్యులతో కలిసి ఇంటి ముందే ఉంటానని స్నేహ స్పష్టం చేసింది. తనకు, తన పిల్లలకు న్యాయం చేయాలని డిమాండ్ చేస్తోంది.

## ఐఎంఏ శాఖకు రాష్ట్ర స్థాయి ఆల్ రౌండర్ అవార్డు

**నిజామాబాద్ టౌన్, ప్రభాతవార్త**
నిజామాబాద్ ఐఎంఏ శాఖకు రాష్ట్రస్థాయి ఆల్ రౌండర్ ఉత్తమశాఖ అవార్డు లభించింది. కరీంనగర్లో నిర్వహించిన ఐఎంఏ 6వ రాష్ట్ర మహాసభలో ఈ అందజేశారు. ఈ సందర్భంగా ఐఎంఏ ప్రధానకార్యదర్శి డా.జలగం తిరుపతి రావు మాట్లాడుతూ.. నిజామాబాద్ ఐఎంఏ శాఖ 2021 - 22 సంవత్సరంలో చేపట్టిన సేవా కార్యక్రమాలు, వైద్య శిబిరాలు, ప్రజల్లో అవగాహన పెంపొందించే కరపత్రాలు, అవగాహన సదస్సులు తదితర కార్యక్రమాలకు ఈ అవార్డు లభించిందన్నారు.

## జిల్లా కలెక్టర్‌ను కలిసిన జిల్లా ఒలింపిక్ సంఘం సభ్యులు

**నిజామాబాద్ టౌన్, ప్రభాతవార్త**
నిజామాబాద్ జిల్లా కేంద్రంలో నూతనంగా ఎన్నికైన జిల్లా ఒలింపిక్ సంఘం సభ్యులు జిల్లా కలెక్టర్ నారాయణ రెడ్డి గారిని మంగళవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా కలెక్టర్ ను శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఒలింపిక్ సంఘం జిల్లా అధ్యక్షుడు ఈగ సంజీవ్ రెడ్డి, ఉప అధ్యక్షుడు బాజిరెడ్డి జగన్, ఏ ప్రవీణ్ రెడ్డి, భక్తవత్సలం, కే వాసు, జనరల్ సెక్రటరీ బొబ్బిలి నర్సయ్య పాల్గొన్నారు.

## జిల్లా ఒలింపిక్ సంఘ సభ్యులకు సన్మానం

**నిజామాబాద్ టౌన్, ప్రభాతవార్త**
నూతనంగా ఎన్నికైన జిల్లా ఒలింపిక్ సంఘ సభ్యులకు రాష్ట్ర మహిళా సహకార అభివృద్ధి సంస్థ %ు% తెలంగాణ రాష్ట్ర మున్నూరుకాపు మహిళా విభాగం చైర్ పర్సన్ ఆకుల లలిత రాఘవేందర్ మంగళవారం మర్యాదపూర్వకంగా కలిసి శాలువా కప్పి ఘనంగా సత్కరించారు. జిల్లా ఒలింపిక్ అధ్యక్షుడు ఈగ సంజీవ్ రెడ్డి, ఉప అధ్యక్షుడు బాజిరెడ్డి జగన్, ప్రవీణ్ రెడ్డి,భక్తవత్సలం, వాసు, జనరల్ సెక్రటరీ బొబ్బిలి నర్సయ్య లను సన్మానించారు.

## డాక్టర్ బాలుకు కరోనా వారియర్ అవార్డు

**భిక్కనూరు, ప్రభాతవార్త**
కామారెడ్డి జిల్లా కేంద్రంలోని క్లాసిక్ గోల్డెన్ ఫంక్షన్ హాల్‌లో బుధవారం షబ్బీర్ అలీ ఫౌండేషన్ ఆధ్వ ర్యంలో రెడ్ క్రాస్, రాష్ట్ర రక్తదాతల సమన్వయకర్త డాక్టర్ బాలుకు కరోనా వారియర్ అవార్డును మాజీ మంత్రి షబ్బీర్ అలీ అందజేశారు. కరోనా సమయంలో 1000 యూనిట్ల రక్తాన్ని,100 యూనిట్ల ప్లాస్మాను ప్రాణాపాయ స్థితిలో ఉన్నవారికి అందజేయడమే కాకుండా వ్యక్తిగతంగా 68 సార్లు రక్తదానం చేయడం అభినందనీయమన్నారు.

## శారీర దారుఢ్య పరీక్షల కోసం గ్రౌండ్ పరిశీలన

**నిజామాబాద్ టౌన్, ప్రభాతవార్త**
నిజామాబాద్ పోలీస్ కమిషనరేట్ పరిధిలోని పోలీస్ రిక్రూట్మెంట్ అర్హత సాధించిన వారికి శారీరధారుఢ్య పరీక్షల కోసం నాగారం వద్ద ఉన్న రాజారాం స్టేడియంలో గ్రౌండ్ను సీపీ నాగరాజు పరిశీలించారు. గ్రౌండ్ పరిస్థితి, గ్రౌండ్లో తీసుకోవలసిన ఏర్పాట్లు, చుట్టుప్రక్కల ప్రదేశాలు, అభ్యర్థులకు ఎలాంటి ఇబ్బంది కలుగకుండా అన్ని రకాల సౌకర్యాలను పరిశీలించారు.

## ఆలయ అభివృద్ధికి విరాళం

**బిక్కనూర్, ప్రభాతవార్త: :**
మండల కేంద్రంలోని దక్షిణ కాశీగా పిలవబడే శ్రీ సిద్ధిరామేశ్వర ఆలయ అభివృద్ధికి మండలంలోని బస్వా పూర్ గ్రామానికి చెందిన మల్లేష్ మోహన్ రెడ్డి ప్రేమ లత కుటుంబ సభ్యులు బుధవారం ఆలయ అభివృద్ధికి 5116 రూపాయల విరాళాన్ని ఆలయ అభివృద్ధి కమిటీ చైర్మన్ అందే మహేందర్ రెడ్డి కి అందజేశారు. ఈ సందర్భంగా ఆలయ అభివృద్ధికి తమ వంతుగా ఆర్థిక సహాయం అందజేసిన భక్తులను శాలువా కప్పి సత్క రించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు రాజు పంతులు, సిబ్బంది పాల్గొన్నారు.

## పిడిఎస్‌యూ రాష్ట్ర మహాసభల కరపత్రాలు విడుదల

**నిజామాబాద్ టౌన్, ప్రభాతవార్త**
డిసెంబర్ 1,2,3 తేదీలలో నిజామాబాద్ జిల్లా కేంద్రంలో జరిగే 22వ రాష్ట్ర మహాసభల కరపత్రాలను ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల ఆవరణంలో పిడిఎస్‌యూ ఆధ్వర్యంలో ఆవిష్కరించారు. పిడిఎస్‌యూ జిల్లా సహాయ కార్యదర్శిలు సంతోష్, ప్రిన్స్, నగర నాయకులు వంశీ మాట్లాడుతూ.. పిడిఎస్‌యూ దృక్పథంతో విద్యారంగ సమస్యలపై నిరంతరం పోరాడుతుందని అన్నారు. జార్జ్ రెడ్డి, జంపాల ఉద్యమ వారసత్వంతో పిడిఎస్‌యూ 50ఏళ్లు పూర్తి చేసుకోబోతున్నామన్నారు.

## అంగన్వాడీ రాష్ట్ర మహాసభలను జయప్రదం చెయ్యండి

**కామారెడ్డి, ప్రభాతవార్త**
తెలంగాణ అంగన్వాడీ టీచర్స్ %ు%హెల్పేర్స్ యూనియన్ రాష్ట్ర మహాసభలు ఈ నెల 20,21న రెండు రోజులపాటు భువనగిరిలో జరిగే రాష్ట్ర మహా సభలను జయప్రదం చెయ్యా లని కామారెడ్డి జిల్లాలోని అంగ న్వాడీ టీచర్స్ అక్క చెల్లెం డ్లు అందరికి సురేష్ గొండ విజ్ఞప్తి చేశారు.ఈ మహా సభలో అంగన్వాడీ టీచర్లు ఎదుర్కొంటున్న సమస్యలు, ఆయా ఎజెండాలా పై చర్చించి మూడు సంవత్సరాలకు సరిపోయేభవిష్యత్ ప్రణాళిక రూపొందించడం జరుగుతుందని ఆయన పేర్కొన్నారు. ఈ మహాసభలో జాతీయ, రాష్ట్ర నాయకులతో పాటు వివిధ రంగాల ట్రేడ్ యూనియన్ నాయకులు పాల్గొంటారని ఈ మహాసభలను జయప్రదం చేసేందుకు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చెయ్యాలని విజ్ఞప్తి చేశారు.



## రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్‌గా ఓమయ్య ఎన్నిక

**నిజామాబాద్ టౌన్, ప్రభాతవార్త**
తెలంగాణ రాష్ట్ర సివిల్ సప్లైస్ కార్పొరేషన్ హమాలీ వర్కర్స్ యూనియన్ మహాసభలు హైదరాబాదులోని సత్యనారాయణ రెడ్డి భవన్ ఏఐటీయూసీ కార్యా లయంలో బుధవారం ఘనంగా నిర్వహించారు. నిజామాబాద్ జిల్లా నుండి రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ గా ఓమయ్య, రాష్ట్ర సహాయ కార్యదర్శిగా దేవేందర్, రాష్ట్ర కమిటీ సభ్యులుగా మోహన్, పవన్ ఎన్నికయ్యారు.

## నవదుర్గ మాత ఆలయంలో ప్రత్యేక పూజలు

**నిజామాబాద్ టౌన్, ప్రభాతవార్త**
షెడ్యూల్ కులాల అభివృద్ధి శాఖ రాష్ట్ర కమిషనర్, ఎన్నికల ఉమ్మడి జిల్లాల అబ్జర్వర్ యోగిత రాణా బుధ వారం అధికారిక పర్యటనలో భాగంగా నిజామాబాద్ జిల్లా కేంద్రానికి విచ్చేసిన సందర్భంగా పాత కలెక్టర్ కార్యాలయ ఆవరణలో గల శ్రీ నవదుర్గ మాత ఆల యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ కమిటీ పక్షాన ఘనంగా సన్మానించిన ఆలయ కమిటీ చైర్మన్ అలుక కిషన్, కో చైర్మన్ సంగం అమృత కుమార్, ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# ఆకట్టుకున్న రంగవల్లి

**బిక్కనూర్, ప్రభాతవార్త:**
మండల కేంద్రంలోని 44వ జాతీయ రహదారి పక్కన టోల్ ప్లాజా వద్ద ఉన్న అహ్మద్ బి.ఎడ్ కళాశాలలో ద్వితీయ సంవత్సరం చదువుతున్న విద్యార్థులకు కోర్సులో భాగం గా ముగ్గుల పోటీలను బుధ వారం నిర్వహించారు. ప్రస్తుతం సమాజంలో ఉన్న స్థితి గతులు, సామాజిక అం శాలు, ప్రతిబింబించేలా ము గ్గులు వేసిన వారికి బహు మతులను ప్రధానం చేశారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ అహ్మద్ పాషా మాట్లాడుతూ విద్యా ర్థులు అన్ని రంగాల్లో రాణించాలని, తాము కన్న తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపక బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

## 8ఏళ్లు నిండిన ప్రతి ఒక్కరూ ఓటుహక్కు కలిగి ఉండాలి

**నిజామాబాద్ టౌన్, ప్రభాతవార్త**
18 ఏళ్లు నిండిన ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా ఓటు హక్కు కలిగి ఉండాలని ఓటరు జాబితా పరిశీలకులు, రాష్ట్ర సాంఘిక సంక్షేమ అభివృద్ధి శాఖ కమిషనర్ డాక్టర్ యోగితారానా అన్నారు. రెండు రోజుల జిల్లా పర్యటనలో భాగంగా బుధవారం ఆమె కలెక్టర్ సి. నారాయణరెడ్డితో కలిసి నిజామాబాద్లోని సుభాష్ నగర్ లోని ఎస్ఎఫ్ఎస్ పాఠశాలలో కొనసాగుతున్న పోలింగ్ బూత్లను క్షేత్రస్థాయిలో పరిశీలించారు.

## రోడ్డు ప్రమాదం

**డిచ్‌పల్లి ప్రభాతవార్త**
నిజాంబాద్ జిల్లా డిచ్పల్లి మండలంలోని ఖిల్లా డిచ్పల్లి గ్రామం వద్ద ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది రైతులు అట్ల తీసుకొచి రోడ్డుపై ఆరబెట్టడంతో ప్రయాణికులకు ఇబ్బందితో రోడ్డు ప్రమాదాల్లో జరుగుతున్నాయి ఈ ప్రమాదానికి ఎఫ్సీఐ వాళ్లు ప్లాట్ ఫామ్ లేక రైతులకు వర్రి ధాన్యాలు ఆరా పెట్టుకునేందుకు తావులేక రోడ్లపై ఆరా పెడుతుంటే ప్రయాణ కొలువు వస్నే కావడంతో యాక్సిడెంట్లు జరుగుతున్నాయి గత ఎన్నో సంవత్సరాల నుంచి చెబుతున్న ఎఫ్సిఐ వాళ్లు ఎవరు పట్టించుకోవడంలేదని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.